క్లుప్తంగా

జీడి రైతులకు మద్దతు ధర కల్పించాలి


అవగాహన కల్పిస్తున్న సంఘ ప్రతినిధులు

టెక్కలి: జీడి రైతులకు మద్దతు ధర కల్పించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.వాసు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.ఎల్లయ్య కోరారు. ఈ మేరకు శుక్రవారం టెక్కలి మండలం బెండకాయ లపేట గిరిజన గ్రామంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డి.నీలవేణి, సిహెచ్.జమ్మయ్య, అప్పారావు, భాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి ఆర్థిక సాయం


ఈశ్వరికి నగదు అందజేస్తున్న దాతలు

మందస: మూలిపాడుకు చెందిన పేద విద్యార్థిని తెలుకుల ఈశ్వరి సొండిపూడి జెడ్పీ హైస్కూల్లో చదివి ట్రిపుల్ ఐటీ సీటు సాధించింది. తండ్రిలేకపోయినా తల్లి కష్టపడి చదివించింది. చదువు నిమిత్తం స్థానికులు రూ.20వేలు, తెలుకుల జిల్లా సంఘం కార్యదర్శి డీజే మూర్తి ఆధ్వర్యంలో నాయకులు రూ.5వేలు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిచ్చుల నళిని, శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, సోషల్‌వర్కర్ ఔగాన ఈశ్వరరావు, హెచ్‌ఎంఎస్.అప్పారావు, వై.తులసీదాసు, నగిరి కరుణాకర్, మద్ది సురేష్ పాల్గొన్నారు.

పోలారావు సేవలు మరువలేనివి


వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ అభివృద్ధితో పాటు పార్టీ ప్రగతికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, దివంగత పిలక పోలారావు చేసిన సేవలు మరువలేనివని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. బెల్లుపడ గ్రామంలో పోలారావు 68వ జయంతి నిర్వహించారు. వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, సంతోష్, ఎంపీపీ బోర పుష్ప, వైఎస్సార్ సీపీ ప్రచార విభాగ జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, వైఎస్సార్ సీపీ క్రిష్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, సచివాలయాల కన్వీనర్ సాలిన ఢిల్లి, చిక్కాఫ్ బోర్డు చైర్మన్ జోహార్‌ఖాన్, వైఎస్సార్ సీపీ నాయకులు కారింగి మోహన్‌రావు, ఉప్పాడ రాజారావు, తడక జోగారావు, సల్లా దేవరాజు, పిలక యాదవరావు, పరపటి కోటిరెడ్డి, ఏ.శ్రీను, ప్రకాషరావు పట్నాయక్ పాల్గొన్నారు.

దివ్యాంగుల శిబిరం విజయవంతం


దరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులు

పలాస: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం దివ్యాంగులు, వయోవృద్ధుల బహుళ ప్రయోజన గుర్తింపు శిబిరం నిర్వహించారు. నియోజకవర్గం నుంచి 174 దరఖాస్తులు రాగా వారికి కావలసిన 233 పరికరాలను గుర్తించారు. ఈ సందర్భంగా జిల్లా విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ కవితకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, అలిమికో సంస్థ సంయుక్తంగా దివ్యాంగుల పరికరాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎన్.రమేష్‌నాయుడు, ఈఓఆర్‌డీ మెట్ట వైకుంఠరావు, పంచాయతీ కార్యదర్శులు లండ శ్రీధర్, సద్గుణ బాబు, రూపేంద్ర, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


మొక్క నాటుతున్న అధికారులు

కవిటి: పర్యావరణ పరిరక్షణలో భాగంగా కవిటి స్టేట్ బ్యాంక్, ఉషోదయ యువజనసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం వేర్వేరుగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ డి.అశోక్‌చక్రవర్తి, తహసీల్దార్ పి.శేఖర్, కోఆప్షన్ సభ్యుడు పాండవ శేఖర్, ప్రిన్సిపాల్ పి.రాజేశ్వరరావు, డీటీరామచంద్రరావు, యువజనసంఘం సభ్యులు పాల్గొన్నారు.

కంచమ్మతల్లిని దర్శించుకున్న నర్తు

కంచిలి: కంచిలి ప్రాంత ప్రజల ఆరాధ్య దైవమైన కంచమ్మతల్లిని ఎమ్మెల్సీ నర్తు రామారావు చామంతి దంపతులు శుక్రవారం దర్శించుకుని అమ్మవారికి చీర, సారె సమర్పించారు.

మహిళా సంక్షేమమే జగనన్న ధ్యేయం


నందిగాం: ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు, ప్రజాప్రతినిధులు


వజ్రపుకొత్తూరు: సున్నా వడ్డీ కార్యక్రమాన్ని తిలకిస్తున్న అధికారులు


సోంపేట: మహిళలకు చెక్కు అందజేస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్


ఇచ్ఛాపురం రూరల్: కొఠారీ ఆర్బీకేలో కార్యక్రమాన్ని తిలకిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు


ఈదుపురం ఆర్బీకేలో వైఎస్సార్ సున్నా వడ్డీ చెక్‌ను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు


మందస: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు


కంచిలి: వైఎస్సార్ సున్నావడ్డీ చెక్కు పంపిణీ చేస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి

ఇచ్ఛాపురం రూరల్: సున్నా వడ్డీతో మహిళలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉన్నారని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. నాలుగో విడత వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద పొదుపు ఖాతాల్లో వడ్డీ సొమ్మును సీఎం జమ చేసే కార్యక్రమాన్ని శుక్రవారం కొఠారీ రైతు భరోసా కేంద్రంలో తిలకించారు. ఈదుపురం రైతు భరోసా కేంద్రంలో ఎంపీపీ బోర పుష్ప, జెట్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రయాదవ్ వీక్షించారు. అనంతరం వెలుగు ఏపీఎం ప్రసాదరావు ఆధ్వర్యంలో 1303 సంఘాలకు రూ.కోటి 72 లక్షల సున్నా వడ్డీ రుణాలు చెక్‌ను లబ్ధిదారులకు అందజేశారు.

- మందస: సున్నావడ్డీ పథకం అమలు నేపథ్యంలో సీఎం జగన్ చిత్రపటానికి మందసలో మహిళా సంఘాలు క్షీరాభిషేకం చేశాయి. 1880 మహిళా సంఘాల్లో 22,180 మంది సభ్యులకు రూ.2.27కోట్లు సున్నావడ్డీ నిధులు జమ చేసినట్లు సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు చెప్పారు. సమావేశంలో ఎంఎంఎస్ అధ్యక్షురాలు సవర కాంతమ్మ, కోశాధికారి బాలక విజయక్ష, అక్కౌంటెంట్ డొంకాన కల్యాణి, సీసీలు పాల్గొన్నారు.
- కంచిలి: మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నాలుగోవిడత వైఎస్సార్ సున్నావడ్డీ నిధులు 1492 సంఘాలకు గాను 1.75కోట్ల చెక్కును ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చల్లా శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ ఎస్.హైమావతి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవ పాత్రో, ఏపీఎం పి.ఉమారాణి, మండల సమాఖ్య అధ్యక్షురాలు పలికల యర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.
- వజ్రపుకొత్తూరు: పాతటెక్కలి సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు మండలానికి సంబంధించి 1906 స్వయం శక్తి సంఘాలకు 4వ విడతగా రూ. 2,27,87,918 సున్నా వడ్డీ అందినట్లు ఎంపీడీఓ సీహెచ్.ఈశ్వరమ్మ తెలిపారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం జాంబవతి, సర్పంచ్ టి.సుశీల, ఎంఎంఎస్ అధ్యక్షురాలు జల్లు ఉషారాణి, ఉప సర్పంచ్ జల్లు శశిభూషణరావు, ఎంపీటీసీ సభ్యుడు బాలక శ్రీను, సీసీ ఇప్పిలి దనలక్ష్మి, సచివాలయ కన్వీనర్ దాసరి దాలయ్య, వీఓఏలు యమున, రత్నాలు తదితరులు పాల్గొన్నారు.
- సోంపేట: మండల పరిషత్ కార్యాలయంలో 1912 సంఘాలకు రూ.6.25 కోట్ల సున్నా వడ్డీ రాయితీని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతి, ఎంపీడీఓ బెందాళం వెంకటరమణ, ఏపీఎం రమణమ్మ, ఎంపీటీసీ పొడుగు కామేష్, వైస్ ఎంపీపీ రేగు ప్రేమ, ఉప సర్పంచ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.
- నందిగాం: సున్నా వడ్డీ రాయితీ విడుదల సందర్భంగా నందిగాంలో జేసీఎస్ కన్వీనర్ జడ్యాడ జయరాం ఆధ్వర్యంలో మహిళలు ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు


పథకాల కరపత్రాలు అందిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

టెక్కలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపకల్పన చేసిన నవరత్నాలతో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు చేరుతున్నాయని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. శుక్రవారం టెక్కలి గ్రామ సచివాలయం -1 పరిధిలో వెంకటేశ్వర కాలనీ, వంశధార కాలనీ, రోటరీ నగర్ వీధుల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరిస్తూ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సరోజనమ్మ, మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఎస్.సత్యం, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, సర్పంచ్‌లు జి.మోహన్‌రెడ్డి, కె.కామేష్, ఎం.శంకర్, నాయకులు వై.అనంతయ్య, జి.అప్పలరెడ్డి, బి.హరి, పి.శ్రీను, డి.కూర్మారావు, డి.పోలయ్య, బాలకృష్ణ, జీవన్, సుహాసిని, డి.శ్రీను, టి.లోకేశ్వర్రావు, కె.చంద్రయ్య, గురివినాయుడు, వై.రామకృష్ణ, సింహాచలం, బి.శ్రీను, ఎస్.కృష్ణ, బి.రాజేష్, బలుసు, వి.ఆదినారాయణ, ఆట్ల రాహుల్‌కుమార్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం


అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న నాయకులు

మందస: ప్రతి గ్రామానికీ మౌలిక సదుపాయాలే కల్పనే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్సార్ సీపీ యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక శేషగిరిరావు, బాలిగాం పీఏసీఎస్ అధ్యక్షుడు సార్ర ఢిల్లేశ్వరరావు అన్నారు. లోహరిబంద వద్ద రక్షణగోడ తదితర అభివృద్ధి పనులకు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు రూ.40లక్షల వ్యయంతో గ్రామస్తులే స్వయంగా అభివృద్ధి చేసుకోవడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కొల్లి తేజేశ్వరరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ అందాల అప్పారావు, పంచాయతీ అధ్యక్షుడు ధర్మాన దువ్వయ్య, సచివాలయం కన్వీనర్ కొరికాన వల్లభరావు, గృహసారథులు బద్రి కూర్మారావు, అందాల సోమయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం


రోడ్డు ప్రమాదంలో ఛిద్రమైపోయిన వ్యక్తి మృతదేహం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యారు. అయితే ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి వివరాలు తెలియరాలేదు. వివరాల్లోకి వెళ్తే.. సుమారు యాభై ఏళ్ల వయసు గల వ్యక్తి పలాస సమీపంలోని ప్రమోద్ దాబా వద్ద శుక్రవారం వేకువజామున మూడు గంటల సమయంలో రోడ్డు దాటుతుండగా ఓ వాహనం అతి వేగంగా వచ్చి అతడిని ఢీకొట్టింది. ఢీకొట్టడమే కాకుండా అతడిపై నుంచి వాహనం వెళ్లిపోవడంతో శరీరం ఛిద్రమైపోయింది. ముఖం సైతం గుర్తుపట్టని విధంగా మారిపోయింది. కాశీబుగ్గ పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి వివరాలు సేకరించారు.

మణిపూర్ నిందితులను శిక్షించాలి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రగతిశీల కార్మిక సంఘం నాయకులు

పలాస: మణిపూర్‌లోజరుగుతున్న ఘటనలకు బాధ్యులను వెంటనే శిక్షించి ప్రశాంత వాతావరణం తీసుకురావాలని ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా కార్యదర్శి పుచ్చ దుర్యోధనరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బొడ్డపాడులో జిల్లా అమర వీరుల స్మారక మందిరం వద్ద శుక్రవారం కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు డి.నారాయణమూర్తి, డి.శ్రీరాములు, ఆర్.గుణవంతు, తామాడ త్రిలోచనరావు, యంపల్లి జోగారావు, మద్దిల ధర్మారావు, అందాల కోటేశ్వరరావు, బొడ్డ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

పరిమళించిన మానవత్వం


వృద్ధుడ్ని ఆశ్రమంలో అప్పగించిన యువకులు

కాశీబుగ్గ: కన్నకొడుకులు తనను చూడటం లేదని ఇళ్లు వదిలి వచ్చేసి రోడ్డు పక్కన దీనంగా ఉన్న వృద్ధుడ్ని యువకులు ఆదుకున్నారు. వజ్రపుకొత్తూరు మండలం అనంతగిరి పంచాయతీ వెంకటాపురం రోడ్డు పక్కన భోజనం లేక దీనంగా, మాటలాడలేని పరిస్థితిలో ఉన్న వృద్ధుడిని అదే గ్రామానికి చెందిన యువకులు అన్నపానీయాలు అందించి ఆదుకున్నారు. అనంతరం కోసంగిపురంలోని అనాథ శరణాలయానికి అప్పగించారు. యువకులు తాడాల రజేష్, బదకల కాంతారావు, రంది బాష్కరరావు, లక్కోజు జిన్నారావు, రంది సాయికుమార్ పాల్గొన్నారు.

దాతల సాయం అభినందనీయం


లౌడ్‌స్పీకర్ అందిస్తున్న దృశ్యం

కవిటి: ప్రభుత్వ బడికి దాతలసాయం అభినందనీయమైనదని హెచ్‌ఎం శివరాంప్రసాద్‌పాఢి అన్నారు. శుక్రవారం రాజపురం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బడిరుణం తీర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా పూర్వవిద్యార్థి, కమలాయిపుట్టుగకు చెందిన ఉప్పాడ మోహనరావు లౌడ్‌స్పీకర్ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సనపల జానకిరావు, ఎంపీటీసీ సనపల కృష్ణారావు, ఉత్తరాంధ్ర ఒడియా మైనార్టీ సంఘం అధ్యక్షుడు సత్యన్నారాయణపాఢి,బెందాళం ఢిల్లీబాబు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

లైన్ షోయింగ్‌తో అధిక దిగుబడులు


వరి నాట్లు వేస్తున్న రైతులు

వజ్రపుకొత్తూరు: ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఖరీఫ్‌లో లైన్ షోయింగ్ పద్ధతిలోకొనలు తుంచి శుద్ధి చేసిన నారును నాటడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని పకృతి వ్యవసాయం పీఆర్‌పీ పెంటయ్య అన్నారు. శుక్రవారం లింగాలపాడులో పకృతి వ్యవసాయం పద్ధతిలో వరి నాట్లు వేయడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గున్న వెంకటరమణ, సరస్వతి, రైతులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు స్మరిద్దాం

స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఔన్నత్యాన్ని దశదిశలా చాటి చెప్పాలని వక్తలు పిలుపునిచ్చారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల వ్యాప్తంగా శుక్రవారం నా భూమి–నా దేశం కార్యక్రమంలో భాగంగా మట్టిని సేకరించారు. అనంతరం మొక్కలు నాటారు. అమరవీరులకు వందనం చేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో సమరయోధులకు వందనం చేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు


టెక్కలి: గూడేంలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


కోటబొమ్మాళి: మొక్కలు నాటుతున్న అధికారులు, నాయకులు


కవిటి: దిగొనపపుట్టుగలో శిలాఫలకం ప్రారంభిస్తున్న దృశ్యం


మందస: కొత్తపల్లిలో నాభూమి-నాదేశం కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం


సంతబొమ్మాళి: నౌపడలో నాభూమి- నాదేశం కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


వజ్రపుకొత్తూరు: పీఎంపురంలో నా భూమి- నా దేశం కార్యక్రమం


నందిగాం: సైలాడ పంచాయతీలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం


సోంపేట: బెంకిలి పంచాయతీలో శిలా ఫలకం ఆవిష్కరిస్తున్న సర్పంచ్ పిరియా దేవిక, గ్రామస్తులు

సంక్షిప్తంగా..

మృతుని కుటుంబానికి పరామర్శ

కంచిలి: గోకర్ణపురం గ్రామానికి చెందిన యువకుడు శీర రామక్రిష్ణ(23) ఇటీవల రైలు ప్రమాదంలో మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు.

మధ్యాహ్న భోజనం మెనూ పరిశీలన

ఇచ్ఛాపురం రూరల్: ధర్మపురం ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం రుచి చూసిన ఎమ్మెల్సీ నర్తు రామారావు సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు సూచనలిచ్చారు. ఎంపీపీ బోర పుష్ప, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రయాదవ్, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, పిట్ట బాలరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు టెక్కలిలో ఉచిత రక్తదాన శిబిరం

టెక్కలి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అభయం యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం టెక్కలి జిల్లా ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు డి.శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాతలు 9441116108, 9494587587 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ, పలాస మండల పరిధిలోని 33/11కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్వహణ పనుల నేపథ్యంలో ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ భూషణ ఒక ప్రకటనలో తెలిపారు.

స్థల వివాదాలు పరిష్కరించాలి

ఇచ్ఛాపురం: జగనన్న కాలనీ లేఅవుట్‌లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఆర్‌డీఓ టి.సీతారామ్మూర్తి మున్సిపల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇచ్ఛాపురం మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎస్.రమేష్, తహసీల్దార్ గురుప్రసాద్, మెప్మా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పుస్తకావిష్కరణ

కాశీబుగ్గ: స్వాతంత్రోద్యమంలో సిక్కోలు వీరులనే పుస్తకాన్ని శనివారం ఉదయం పది గంటలకు కాశీబుగ్గ గణపతి రెసిడెన్సీలో ఆవిష్కరించనున్నట్లు నిర్వాహకులు కుత్తుం తాతారావు ఒక ప్రకటనలో తెలిపారు. కుత్తుం వినోద్‌కుమార్ రచించిన ఈ పుస్తకాన్ని మంత్రి సీదిరి అప్పలరాజు, కమర్షియల్ టాక్స్ అడిషనల్ కమిషనర్ (వీఆర్‌ఎస్) జుత్తు తాతారావు ఆవిష్కరిస్తారని, జర్నలిజం ప్రొఫెసర్ డాక్టర్ జి లీలావరప్రసాదరావు పరిచయం చేస్తారని పేర్కొన్నారు.

తక్షణ సాయం అందజేత

టెక్కలి రూరల్: మండలానికి చెందిన వట్టికుళ్ల కుర్మారావు ఇటీవల మరణించడంతో ఆ కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం తక్షణ సహాయం రూ.10వేలను టెక్కలి ఎంపీపీ ఆట్ల సరోజినమ్మ, సర్పంచ్ గొండేల సుజాత శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ కె.మోహన్, పార్టీ నాయకులు యర్ర అనంతయ్య, డి.శ్రీను పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుతో అధిక దిగుబడులు

కంచిలి: నవధాన్యాల సాగుతో వరి పంటలో అధిక దిగుబడి సాధించడంతోపాటునేల సారవంతమవుతందని ప్రకృతి వ్యవసాయ విధానం రీజనల్ అధికారులు కె.ప్రకాష్, జి.హేమసుందర్ అన్నారు. గోకర్ణపురంలో 150 ఎకరాల్లో సాగవుతున్న నవధాన్యాలు పంటను పరిశీలించారు. అనంతరం పంటకోత ప్రయోగాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మండల యాంకర్ టి.శివానందం, డివిజనల్ యాంకర్ యశోద, ఎన్.ఎఫ్.ఎ.చంద్రబాను, ఐసీఆర్‌పీ కామరాజు తదితరులు పాల్గొన్నారు.

‘ఈ-క్రాప్’పై అవగాహన కల్పించాలి

కంచిలి: ఈ–క్రాప్ నమోదుపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, తహశీల్దార్ ఎస్.హైమావతి, ఎంపీడీఓ సీహెచ్. శ్రీనివాసరెడ్డి, పశువైద్యాధికారి టి.శిరీష పాల్గొన్నారు.

- నందిగాం: వరి పంటకు ఈ–క్రాప్ త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. మండలి చైర్మన్ శ్యామసుందరరావు అధ్యక్షతన, ఏఓ శ్రీకాంత్‌వర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.వి.పద్మావతి, ఎంపీడీఓ శివప్రసాద్, వంశధార జేఈ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.
- సోంపేట: వర్షాభావ పరిస్థితులు నేపథ్యంలో ప్రత్యామ్నాయ ప్రణాళికలపై రైతులకు శాస్త్రవేత్తలతో సూచనలిప్పించాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు సూచించారు. తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కర్రి కామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.